# తొలి వెలుగు

ఆదివారం,
25 జులై 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## వ్యాక్సిన్..సెప్టెంబర్ నుండి!



**న్యూఢిల్లీ, తొలి వెలుగు**

18 సంవత్సరాల లోపు పిల్లలకు కూడా సెప్టెంబర్ వరకు వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ఎయిమ్స్ చీఫ్ డా.రణదీప్ గులేరియా అన్నారు. భారత ఫార్మస్యూటికల్ కంపెనీ జైడస్ క్యాడిలా ఇప్పటికే ట్రయల్స్ చేస్తుందని... ట్రయల్ డేటా కూడా సమర్పించిందన్నారు. **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## గెలి'చాను'..



**న్యూఢిల్లీ :** టోక్యో ఒలింపిక్స్‌లో భారత కీర్తి పతాకం రెపరెపలాడింది. మీరాబాయి చాను వెయిట్ లిఫ్టింగ్ 49 కిలోల విభాగంలో రజతం సాధించింది. స్నాచ్‌లో 87 కిలోలు ఎత్తిన ఆమె.. క్లీన్ అండ్ జర్క్‌లో 115 కిలోలు ఎత్తింది. మొత్తం 202 కిలోలు పైకెత్తి తొలి పతకం అందుకుంది. కరణం మల్లీశ్వరి తర్వాత మీరాబాయి సత్తా చాటింది.

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## రెబల్స్ టూ చీఫ్స్..

**బీజేపీలో అలా- కాంగ్రెస్‌లో ఇలా!**







**హైదరాబాద్ ప్రతినిధి, జులై 24(తొలి వెలుగు):**

తెలంగాణ నుండి రేవంత్ రెడ్డి, పంజాబ్ నుండి నవజ్యోత్ సింగ్ సిద్ధూ, మహారాష్ట్ర నుండి నానా పటోల్... ఇలా కొత్తగా పీసీసీ అధ్యక్షులైన వారందరికీ బీజేపీ మూలాలే కనపడుతున్నాయి రేవంత్ రెడ్డి తన రాజకీయాలను ఏబీవీపీ నుండి మొదలుపెట్టి మధ్యలో టీఆర్ఎస్, టీడీపీకి వెళ్లి కాంగ్రెస్ లోకి చేరారు. 2017లో కాంగ్రెస్‌లో చేరిన రేవంత్ 2021లో ఏకంగా పీసీసీ చీఫ్ అయ్యారు. ఇటు సిద్ధూ కూడా గతంలో 10సంవత్సరాల పాటు బీజేపీలోనే ఉండి వచ్చారు. ఇక మహారాష్ట్ర చీఫ్ పటోల్ తన రాజకీయ జీవితం కాంగ్రెస్ లోనే మొదలైనా 2009-2018మధ్యలో బీజేపీ కండువా కప్పుకొని రిటర్న్ అయిన నేతనే.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# భయం!




## ఈ గులాబీకి ఏమయ్యింది?




- లైఫ్ లో ఫస్ట్ టైం సారుకు దడ
- ఇరవైనాలుగ్గంటలూ అదే ఆలోచన
- ఈటలకు ధీటైన అభ్యర్థి ఎవరు!
- సీఎం సహా అందరి దృష్టి అక్కడే
- కరోనా, వరదలు..అన్నీ ఆ తర్వాతే!
- ఓసీ, బీసీ, దళిత- అంతులేని అన్వేషణ
- కౌన్ బనేగా.. హుజూరాబాద్ అభ్యర్థి!
- గెలుపు సరే.. ముందు అభ్యర్థికి దిక్కేది

బహుశా తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపించిన తర్వాత మొట్ట మొదటి సారి కేసీఆర్ లో ఇంత భయం.. ఇంత అయోమయం. ఎలాంటి పరిస్థితినైనా తనదైన దూకుడుతో, ప్రత్యర్థుల ఊహాకందని ఎత్తులతో చిత్తు చేసే గులాబీ బాస్‌కు ఇంతలా పిచ్చెక్కించిన సందర్భం మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. పాపం! పగలూ, రాత్రీ అదే ధ్యాస. ఇంకా చెప్పాలంటే భవిష్యత్తును తలుచుకుని భయం భయం. ఇంతకీ సారును ఇంతలా కలవరపెట్టే టాపిక్ ఏంటో తెలుసా..! హుజూరాబాద్ లో టీఆర్ఎస్ అభ్యర్థిత్వం.

**హైదరాబాద్ ప్రతినిధి, జులై 24(తొలి వెలుగు):**

ఈటల రాజీనామాతో టీఆర్ఎస్‌లో ఈ డ్రామా మొదలైంది. ఇంకా చెప్పాలంటే ఈటలకు ధీటైన అభ్యర్థి కోసం వేట మొదలైంది. ఒక సీఎంగా ఎన్నో బాధ్యతలున్నా, అన్నీ హుజూరాబాద్ ముందు హుష్ కాకీ అయిపోయాయి. కరోనా థర్డ్‌వేవ్, ఖజానా రుణబారం, ఉద్యోగుల వేతనాలు, వరదలు, శాంతి భద్రతలు.. ఇలా ఇంకెన్నో ముఖ్యమైన అంశాలన్నీ మరుగునపడిపోయాయి. కారణం సీఎం స్వయంగా హుజూరాబాద్ జపం చేస్తుంటే మంత్రులు, అధికారులు ఇంకో పనేం చేస్తారు. పైగా మంచిఐఏఎస్ అధికారులను హుజూరాబాద్ కోసం ఏర్పాటుచేయమని బాసే చెప్పారు. దీనికి తోడు భారీగాఇంటెలిజెన్స్‌వర్గాలు.అంటే..ఒక్క హుజూరాబాద్ కోసం తెలంగాణ పాలన స్తంభింపచేశారన్న మాట. **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## పొంచి వున్న ముప్పు!

**● 28న మరో అల్పపీడనం**



**హైదరాబాద్ ప్రతినిధి, జులై 24(తొలి వెలుగు):**

తెలుగు రాష్ట్రాలు తడిసి ముద్దవుతున్నాయి. భద్రాద్రి గోదారి ఉగ్రరూపానికి ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేశారు. అటు కొన్ని జిల్లాల్లో ఇప్పటికీ పదుల సంఖ్యలో గ్రామాలు జలదిగ్బంధంలోనే వున్నాయి. కొన్నిచోట్ల జనం సహాయక చర్యల కోసం అలమటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పడుతున్న వర్షాలను చూస్తుంటే.. ఆకాశానికి చిల్లు పడినట్లే అనిపిస్తోంది.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## మాట జాగ్రత్త!

- కేసీఆర్ ఫోన్ వైరల్
- ఈటలను వాడు, వీడు అంటూ..!



**హైదరాబాద్ ప్రతినిధి, జులై 24(తొలి వెలుగు):** ఓవైపు హుజూరాబాద్ ఉపఎన్నిక కోసమే దళిత బంధు తీసుకొచ్చారని విపక్షాలు విమర్శలు చేస్తూనే ఉన్నా..ఇంకోవైపు కేసీఆర్‌తన పనితాను చేసుకుపోతున్నారు. నియోజకవర్గంలోని దళిత నాయకులతో 26న ప్రగతి భవన్ లో మీటింగ్ పెడుతున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి నేతలకు స్వయంగా ఫోన్ చేస్తున్న కేసీఆర్.. మంచి టిఫెన్, భోజనం తిని పథకంపై చర్చించుకుందామని చెబుతున్నారు. అయితే ఓ ఎంపీటీసీతో సీఎం మాట్లాడిన ఫోన్ సంభాషణ లీక్ కావడంతో అదికాస్తా వైరల్ అవుతోంది. అందులో ఈటల రాజేందర్ గురించి మాట్లాడిన కేసీఆర్ వాడిన భాషపై అభ్యంతరం చెబుతున్నారు ఈటల ఫ్యాన్స్, బీసీ సంఘాల నేతలు.

## కేటీఆర్‌కు షర్మిల గిఫ్ట్!



**హైదరాబాద్, తొలి వెలుగు**

మంత్రి కేటీఆర్ బర్త్ డే సందర్భంగా నిన్న,టీఆర్ఎస్ వర్గాలు రామన్న.. సూపర్, బంపర్ అంటూ పొగడ్తలతో ముంచెత్తుతున్నాయి. అయితే ఈమధ్యే తెలంగాణలో పార్టీని ప్రారంభించిన వైఎస్ షర్మిల.. కేటీఆర్‌కు బర్త్ డే విషెస్ చెబుతూనే ప్రభుత్వానికి చురకలంటించారు. **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## నాకు పేరు వస్తుందనే?



- కరోనా టైంలో ఎంతో చేశాను
- కేసీఆర్ వి కుట్ర రాజకీయాలు
- ప్రజాదీవెన యాత్రలో ఈటల
- నేను కేసీఆర్ బొమ్మతో గెలిస్తే
- బిడ్డను ఎందుకు గెలిపించుకోలేదు..?

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## నిర్లక్ష్యం-నిండాముంచింది

**కేసీఆర్ సర్కార్ అజాగ్రత్త ఖరీదు!**





**హైదరాబాద్ ప్రతినిధి, జులై 24(తొలి వెలుగు):**

ఒకప్పుడు నీళ్లు లేక ఏడ్చి... వానకు ఎదురుచూసి ఎవుసం చేసిన రైతులు వాళ్లు. అప్పు చేసి బోర్లు వేసి... ఆ బోర్లు పడ్డా పడకున్నా భూమినే నమ్ముకున్న రైతన్నలు. కాలం అయితేనే పారే వాగులపై ఆధారపడ్డ బతుకులు అవి. తెలంగాణ వచ్చాక ఆ భూములకు నీళ్లొస్తాయని కలలు కన్న నది పరివాహక ప్రజలకు ఇప్పుడు భూమే లేకుండా పోతోంది. ఇందుకు కారణం ఏ ప్రకృతి వైపరీత్యమో కాదు .. ముందుచూపులేని మన ఏలినవారి పైత్యం. కేసీఆర్ సర్కార్ వచ్చాక లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో, కొన్ని చోట్ల మైక్రో ఇరిగేషన్ పేరుతో వాగులపై చెక్ డ్యాంలు నిర్మించారు. ఏ జిల్లాకో నీరిచ్చేందుకు ఇక్కడ వాటర్ స్టోర్ చేసుకుంటున్నారు. కానీ ఆ వాగులు, వారు నిర్మించిన కాల్వల సామర్థ్యం ఎంత...? ఆ కాల్వలో ఎంత నీరు వదలొచ్చు అన్న సోయి ఇటు ప్రభుత్వానికి, అటు అధికారులకు ఉంటే ఆ కాల్వల పక్కన ఉన్న రైతులు కూడా ఆనందించే వారు. కానీ..

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**
https://tolivelugu.com/

## టీఆర్ఎస్ ఎంపీకి జైలు



**హైదరాబాద్, తొలి వెలుగు**

మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవితకు 6నెలల జైలు శిక్ష పడింది. 2019ఎన్నికల ప్రచారంలో డబ్బులు పంచారనే కేసులోఆమెకు జైలు శిక్షతో పాటురూ.10వేల జరిమానా విధించింది ప్రజా ప్రతినిధుల కోర్టు.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## తెలంగాణలోనూ ట్యాపింగ్

**కలిసి పోరాడుదాం- కోదండరాం**

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## ఉద్యోగాలపై వార్నింగ్

- **కేసీఆర్‌పై రేవంత్ ఫైర్**
- **తెలంగాణ భవన్‌లో వివక్ష!**
- **మన ఉద్యోగాలు మనకేవీ?**

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**
https://tolivelugu.com/

## మద్యం డోర్ డెలివరీకి ఓకే

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**
https://tolivelugu.com/

## ఈటల గెలుపు ఖాయం

**బండి సంజయ్ ధీమా**

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**